# పసుపు పండుగకు సర్వం సిద్ధం

- హైబ్రిడ్ విధానంలో మహానాడు
- జిల్లాలో 74 క్లస్టర్ల ద్వారా మహానాడు కార్యక్రమాలు
- ఇంధన పొదుపులో భాగంగా వినూత్న ప్రయత్నం



4లో


ఆంధ్రప్రభ

కృష్ణా । ఎన్టీఆర్

బుధవారం | 27 మే 2026 | 16 పేజీలు





# అంధకారంలో
# విద్యార్థుల శ్రీ భవిష్యత్

విద్యను వ్యాపారంగా చేసుకుంటూ విద్యాసంస్థలు దోపిడీకి తెగబడుతున్నాయి. విద్యాశాఖ నిబంధనలు అతిక్రమించి ఇష్టారాజ్యంగా విద్యాసంస్థలు నడుపుతున్నా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ప్రైవేటు యాజమాన్యాలు చెలరేగిపోతున్నాయి. ఇరుకు గదుల్లో విద్యాసంస్థలు నిర్వహిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయటంతో పాటు విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేసేలా వికృత చేష్టలు చేస్తున్నారు. దీనితో విద్యార్థుల భవిష్యత్ అంధకారంలో పడుతుందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా విద్యాశాఖ అధికారులు ప్రైవేటు యాజమాన్యాల వ్యవహారశైలిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇష్టారాజ్యంగా ఫీజుల దందా కొనసాగిస్తున్నారు.

కృష్ణాబ్యూరో, ఆంధ్రప్రభ

4 లో





# పీజీఆర్ఎస్‌లో సివిల్ వివాదాలే అత్యధికం

- కోర్టు పరిధి తగాదాలతో పోలీసులకు అదనపు భారం
- లా అండ్ ఆర్డర్‌తోపాటు సివిల్ ఫిర్యాదులతో ఒత్తిడి
- ప్రజా సమస్యల పరిష్కారానికై అదనపు గంటలు పనిచేస్తున్న సిబ్బంది
- అధిక పనిభారంతో అనారోగ్య సమస్యల బారిన పడుతున్న పోలీసులు
- సివిల్ వివాదాల భారం మోస్తున్న పోలీస్ శాఖ

8 లో



విజయవాడ పోలీస్ కమిషనరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కార్యక్రమానికి ఇటీవలే భారీగా సివిల్ వివాదాలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం విజయవాడ ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్‌లో జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి 61 ఫిర్యాదులు రాగా అందులో 29 సివిల్ లావాదేవీలకు సంబంధించిన ఫిర్యాదులే వచ్చాయి. భూ, ఆస్తి తగాదాలు, నగదు లావాదేవీలు, భాగస్వామ్య వివాదాలు వంటి అంశాలే ఎక్కువగా పోలీసుల ముందుకు వస్తుండటంతో అసలు కోర్టుల పరిధిలో పరిష్కారం కావాల్సిన కేసులు ఇప్పుడు పోలీస్ ప్రజా వేదికలను ఆశ్రయిస్తున్న పరిస్థితి నెలకొంది.

ఆంధ్రప్రభ, నిఘావిభాగం

# వామ్మో..ఎండ



9 లో

- అల్లాడిపోయిన ప్రజానీకం
- వడగాల్పులకు ఆపసోపాలు
- కంకిపాడు, పెనమలూరులో 48 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు
- శీతల పానీయాలతో సేద తీరుతున్న ప్రజలు
- జిల్లాలో వడదెబ్బకు ఇద్దరు మృతి, పలువురు అస్వస్థత

వేసవి ఎండలకు ప్రజలు అల్లాడిపోతున్నారు. వామ్మో.. ఇవేమి ఎండలురా బాబోయ్ అంటూ ప్రజలు భయపడిపోతున్నారు. రోహిణి కార్తె ప్రారంభం కావటంతో రోళ్లు పగిలే ఎండలు ఉగ్ర ప్రతాపాన్ని చూపిస్తున్నాయి.

కృష్ణాబ్యూరో, ఆంధ్రప్రభ

## ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు సరఫరా

- అమృత్ 2.0 పథకంలో రూ. 57 కోట్లు మంజూరు
- మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు
- రెండు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపన



ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు తదితరులు

**ఇబ్రహీంపట్నం, మే 26 (ఆంధ్రప్రభ):** పట్టణంలో ప్రతి ఇంటికి రక్షితనీరు సరఫరా చేయడమే లక్ష్యంగా అమృత్ 2.0 స్కీంలో మంజూరైన రూ.57 కోట్లతో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు తెలిపారు. కొండపల్లి పట్టణ పరిధిలో అమృత్ 2.0 పథకం కింద రెండు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం రైతు బజారు వద్ద రూ.2.77 కోట్ల అంచనా వ్యయంతో 1000 కిలో లీటర్ల సామర్థంతో ఒక ఓవర్ హెడ్ ట్యాంకు, బొమ్మల కాలనీలో రూ. 74.36 లక్షల వ్యయంతో 600 కిలో లీటర్ల సామర్థంతో మరొక ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మిస్తున్నట్లు చెప్పారు. అమృత్ 2.0 పథకంలో కొండపల్లి పట్టణంలో మొత్తం ఐదు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. దీంతో పట్టణంతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. భవిష్యత్తులో ప్రజలకు నిరంతరాయంగా రక్షిత నీరు అందించే అవకాశం ఉందన్నారు. పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసులు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కె.బాలాజీ, కౌన్సిలర్ చనమోలు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఒలింపియాడ్ పరీక్షల్లో మెరిసిన విజయవాడ విద్యార్థులు

**ఉయ్యూరు, మే 26 (ఆంధ్రప్రభ):** విద్యా రంగంలో విజయవాడ విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ (ఎస్ఓఎఫ్) నిర్వహించిన అంతర్జాతీయ ఒలింపియాడ్ పరీక్షల్లో నగరానికి చెందిన విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా 70 దేశాల నుంచి లక్షలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పరీక్షల్లో విజయవాడ నుంచి 10 వేలకుపైగా విద్యార్థులు తమ ప్రతిభను పరీక్షించుకున్నారు. విజయవాడలోని అట్కిన్సన్ హైస్కూల్‌కు చెందిన మూడో తరగతి విద్యార్థులు ఎస్.కే. తనిషా, బి. అద్విక్, బి. సుహాన్ అంతర్జాతీయ సాధారణ జ్ఞాన ఒలింపియాడ్ పరీక్షలో అంతర్జాతీయ స్థాయిలో తొలి ర్యాంకు సాధించి నగరానికి గర్వకారణంగా నిలిచారు. వీరికి బంగారు పతకాలు అందజేయడంతో పాటు అత్యుత్తమ ప్రతిభా ధృవపత్రాలు, విశిష్టత సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ మహాబీర్ సింగ్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో పోటీ స్ఫూర్తి, విశ్లేషణాత్మక ఆలోచనలను పెంపొందించడంలో ఒలింపియాడ్ పరీక్షలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. విజయవాడ విద్యార్థులు సాధించిన విజయాలు వారి కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా పాఠశాలలు ప్రోత్సహించడం వల్లే ఇటువంటి విజయాలు సాధ్యమవుతున్నాయని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# పసిబిడ్డకు తీరని కష్టం

- తల్లి తనువు తాకని ఒక్కరోజు శిశువు
- క్యార్ క్యారుమంటూ ఏడుపులు
- మచిలీపట్నంలో బాలింత మృతితో అనాథగా మూడేళ్ల చిన్నారి
- తల్లి స్పర్శ కోసం చిన్నారి ఆక్రందన
- భోరున విలపిస్తున్న తండ్రి





**(ఆంధ్రప్రభ - కృష్ణా బ్యూరో):** పసి గుడ్డుకు చెప్పరాని కష్టం వచ్చింది. నవ మాసాలు తల్లి గర్భంలో అటు ఇటు తిరుగుతూ ప్రపంచంలో తొలిసారిగా తల్లిని చూసుకోవాలనుకున్న శిశువుకు తీరని కష్టమొచ్చింది. మచిలీపట్నం బైపాస్ రోడ్డు వాసవి భవనం ప్రాంతానికి చెందిన హరితకు నవమాసాలు నిండటంతో సోమవారం సాయంత్రం మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడపిల్లకు జన్మనిచ్చింది. అనంతరం ఐసియుకు తరలించకుండా సాధారణ వార్డుకు వైద్య సిబ్బంది తరలించారు. ఆమె తీవ్ర అస్వస్థతకు గురి కావటంతో వైద్యులు మరలా ఆపరేషన్ చేశారు. మంగళవారం ఉదయం హరిత మృతి చెందింది. తల్లి పాల రుచి చూడాల్సిన ఒక్కరోజు పసి కందు క్యార్ క్యారుమంటూ ఏడుసుండటంతో చూసిన పలువురు కన్నీరు మున్నీరు అవుతున్నారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే హరిత మృతి చెందినట్లు కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. హరితకు గతంలో మూడేళ్ల చిన్నారి ఉంది. అమ్మ ఎక్కడ ఉంది నాన్న అంటూ వెతుకుతున్న సంఘటన చూస్తే కన్నీరు ఆగక తప్పదు. ఒక్క రోజు వయస్సు ఉన్న శిశువును కుటుంబీకులు ఎతుకుని తిప్పుతున్నా ఉక్కబెట్టిన శిశువు పాలిచ్చే తల్లి లేదని తెలియని పరిస్థితి. కుటుంబసభ్యులు ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని వేడుకోగా, వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పేర్ని కిట్టు వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు.

**అమ్మ ఎక్కడ నాన్న :-**

మూడేళ్ల వయస్సు గల చిన్నారి తండ్రిని అమ్మ ఎక్కడ ఉంది నాన్న అంటూ అడుగుతున్న ప్రశ్నకు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న ఘటన కలచివేస్తోంది. మూడేళ్లుగా తల్లితో ఉన్న అనుబంధంతో అమ్మ కోసం ఆ చిన్నారి వెతుకుతున్న తీరు పలువురిని కన్నీరు పెట్టిస్తుంది. అమ్మ తిరిగి రాని లోకానికి వెళ్లిపోయిందని చెప్పే పరిస్థితి లేకపోవటంతో కుటుంబసభ్యులు చిన్నారిని పక్కకు తీసుకుని ఆడించే ప్రయత్నం చేస్తున్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ ఏడుపులతో కొద్ది సేపు, ప్రశాంతంగా నిద్రిస్తూ కొద్ది సేపు ఉండటంతో ఈ ఇద్దరు పిల్లలను ఎలా పెంచాలనే తండ్రి, కుటుంబసభ్యులు విలపిస్తున్న తీరు కలచివేస్తోంది. దేవుడా? ఎందుకు మాకే ఇంతటి కష్టాన్ని ఇచ్చావ ని ఆ కుటుంబీకులు బాధతప్త హృదయాలతో విలపిస్తున్నారు. తల్లి ప్రేమకు దూరంగా మూడేళ్ల చిన్నారి చూసిన వారు బాధపడుతుండగా, ఒక్క రోజు శిశువు తల్లి వెచ్చదనంకు దూరంగా ఉన్న దృశ్యాలు కలచివేసింది.

## పాత ఓఎన్‌జీసీ రిగ్‌లో చెలరేగిన మంటలు

- మంటలను ఆర్పివేసిన అగ్నిమాపకశాఖ సిబ్బంది

**నాగాయలంక ,మే26 (ఆంధ్రప్రభ) :** కృష్ణా జిల్లా నాగాయలంక మండలం పరిధిలోని వక్కపట్లవారిపాలెం - భావదేవరపల్లి పంట పొలాల మధ్య ఉన్న నంగేగడ్డ పాత ఓ.ఎన్.జీ.సీ రిగ్ పాయింట్ వద్ద మంగళవారం మధ్యాహ్నం మంటలు చెల రేగి పొగలు కమ్ముకున్నాయి. రిగ్ ఉన్న ప్రాంతంలోని రైతుల పొలాలు ఉన్నాయి. వేసవి ఎండల తీవ్రతకు మంటలు లేచాయా..ఎవరైనా పంట పొలాలలోని తుక్కును అంటించారా అని స్పష్టంగా తెలియదు. పాత రిగ్ లోకి మంటలు లేచి దట్టమైన పొగలు కమ్మాయి. చుట్టుపక్కల ఉన్న ముండ్ల చెట్లు కాలిపో యాయి. ఈ ఘటన తెలుసుకున్న అవనిగడ్డ అగ్నిమాపక కేంద్రం సిబ్బంది హుటాహుటిన పాత రిగ్ ప్రాంతానికి వచ్చి మంటలను అదుపు చేశారు. ఒక్కసారిగా భారీగా పొగ రావడంతో ప్రజలు భయాందోళన గురయ్యారు. నాగాయలంక తహశీల్దార్ సిహెచ్. వీరాంజనేయ ప్రసాద్, అవనిగడ్డ సీఐ జి.యువకుమార్, ఎస్ఐకె.రాజేష్, ఓఎన్.జీ.సీ సిబ్బంది పర్యవేక్షించారు



## చెన్నైస్ అమృత కాలేజీలో సంస్కృతి వేడుకలు

**విజయవాడ, మే 26 (ఆంధ్రప్రభ) :** నగరంలోని చెన్నైస్ అమృత హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీలో సంస్కృతి పేరుతో సాంస్కృతిక వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నటులు డెమోన్ పవన్, రీతూ చౌదరి హాజరై సందడి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కళాశాల విద్యార్థు ల ప్రతిభ, శక్తి సామర్థ్యాలను ఎంతగానో అభినందించారు. సాధారణంగా విద్యా సంస్థలు కేవలం చదువుపైనే శ్రద్ధ పెడతాయని, కానీ చెన్నైస్ అమృత కాలేజీ విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్, స్పోర్ట్స్, కల్చరల్ యాక్టివిటీస్ వంటి అన్ని రంగాల్లో సమానమైన



నైపుణ్యాలను పెంపొందిస్తోందని కొనియాడారు. విద్యార్థులు ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్స్ సాధించడం వారి అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యం, ప్రతినిధులు గీతా మాట్లాడుతూ... తమ సంస్థలో 90శాతం ప్రాక్టికల్ నాలెడ్జ్, 100శాతం ప్లేస్‌మెంట్స్ అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మరియు అంతర్జాతీయంగా 31,000 పైగా విద్యార్థులు వివిధ రంగాలలో స్థిరపడ్డారని వెల్లడించారు. కేవలం హోటల్ మేనేజ్‌మెంట్ మాత్రమే కాకుండా, ఏవియేషన్, నర్సింగ్ సెక్టార్లలో కూడా కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. విజయవాడ, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చి లలోనే కాకుండా త్వరలో ముంబై, ఢిల్లీలలో కూడా కొత్త బ్రాంచ్‌లను విస్తరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భానుమతి సీఓఓ (ప్రధాన నిర్వహణ అధికారి) సురేన్, డీన్, అకాడెమిక్స్, రాజరాజేశ్వరన్ ప్రాంతీయ మేనేజర్, మునవర్ పాషా ప్రవేశాల విభాగ అధిపతి, భీమినేని వెంకటేష్ ప్రిన్సిపాల్, గీతా మేడిసెట్టి మేనేజర్ లు పాల్గొన్నారు.

## శానిటేషన్ అధ్వాన్నం

- మురుగుపోయే దారిలేదు..
- ఇదీ 25వ డివిజన్ దుస్థితి..
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు





**విజయవాడ సెంట్రల్ ,మే26(ఆంధ్ర ప్రభ) :** స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాల ద్వారా పరిసరాలు పరిశుభ్రత కొరకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నది.ఈ కార్యక్రమాలు ప్రచారంకే ఉపయోగంగాఉన్నట్లు ఆచరణలో అవి శూన్యంగా కనబడుతున్నాయి. విజయవాడ నగరం శానిటేషన్ లో ఇటీవల మంచి ర్యాంకుతో గుర్తింపు పొందింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి లోకేష్ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ స్థానిక ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరావు, మున్సిపల్ కమిషనర్ ఇలా ఉన్నత అధికారులు శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతుంటే స్థానిక 25డివిజన్ ప్రాంతంలో శానిటేషన్ అధ్వానంగా ఉంది.

**..అరండల్పేట ఖాజావారి విధిలో మురుగుపోలేని స్థితి...**

అరండల్పేట అంటేనే విజయవాడ నగరానికి నడిబొడ్డు కేంద్రంగా ఉంది. ఇక్కడ అనేక సెల్ఫోన్,వస్త్ర ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్, వాచీలు, కళ్ళజోడు షాపులు ఉన్నాయి. వీటి ద్వారా వివిధ ప్రాం తాల నుండి అనేకమంది నగరంలోనికి వచ్చి కొనుగోలు చేస్తూ ఉంటారు తద్వారా ఇక్కడ పారిశ్రామిక వాడాలా విరాజిల్లుతుం ది. ఇటువంటి ఏరియాలో శానిటేషన్ చూస్తే చాలా అధ్వానంగా ఉంది. ప్రజలు ముక్కులు మూసుకొని ఆ వీధుల్లో నడుచుకుం టూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల మురుగు కాలువ మట్టితో కూడుకుపోయి ఉంది మురుగు కాలువలో దోమల, ఈగల, కీటకాల వ్యర్థాలతో తేలియాడుతున్నాయి.

**..సీతా రామపురం,చేపలవారి వీధిలో...**

నగర శివారు ప్రాంతం నుండి విజయవాడ పట్టణానికి వెళ్లే రహదారిలో సీతారామపురం అనే ప్రాంతం తారసపడుతున్నది. ఈ ప్రాంతంలో ప్రముఖ హాస్పిటల్స్ ఇక్కడ ఉన్నాయి. రాష్ట్ర నలుమూలల నుండి వివిధ రోగాలతో బారిన పడినవారు ఇక్కడ హాస్పటల్కు వచ్చి చేరుతుంటారు.వారి వైద్యానికి ఖర్చు ఒక్క ఎత్తు అయితే శానిటేషన్ చూసి అమ్మో అని భయపడుతున్నారు. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన సైడ్ కాలవపై చప్ట క్రింద చెత్త వ్యర్థాలు పేరుకుపోయి దుర్గాందాన్ని వేదజల్లుతున్నది.

**..రెహమాన్ వీధిలో..**

రెహమాన్ వీధిలోని సైడ్ కాల్వలు చెత్త వ్యర్థాలతో నిండు కున్నాయి. ఆకులు,పూలు రాలిపోయి సైడ్ కాలువలో పడి ఉన్నా యి.

**..దుర్గాఅగ్రహారంలో..**

దుర్గాఅగ్రహారంలోని సైడ్ కాలంలో మురుగు పార్లర్ లేకుండా ఉంది చెత్త వ్యర్థాలు కాలువలో తేలియాడుతున్నాయి. దోమలకు ఆవాసాలుగా ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు. అన్నదాన సమాజం రోడ్డు సైడ్ కాలువ కుదించుకుపోయి ఉంది. మురుగుపారుదలు లేకుండా ఉంది తద్వారా దుర్వాసన వెదజల్లోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వీఎంసీ ఉన్నతాధికారులను స్థానికులు కోరుతున్నారు.





